# కాలం మారిందా క్యాలెండర్ మారిందా ?!




## క్రొత్త సంవత్సరంలో - క్రొత్త దనమెంత?

సర్వోన్నతుడు, సర్వశక్తిమంతుడు, సకలాశీర్వాదాలకు కారణభూతుడైన దేవాధి దేవునికి, సర్వేశ్వరుడుగా, పరమేశ్వరుడుగా, పరమాత్ముడుగా కూడా సర్వలోక ప్రజల చేత నిత్యము పూజింపబడుతున్న మహాదేవుడైన మన పరమతండ్రికి ఆయన ప్రియకుమారుడు, మనుషులందరికి ప్రభువును రక్షకుడైన క్రీస్తుయేసు ద్వారా పరిశుద్ధాత్ముని సహాయ సహవాసములతో వేవేల కృతజ్ఞతా స్తుతులు స్తోత్రాలు సమర్పిస్తున్నాను. ప్రజలందరి పాపవిమోచన కొరకు కల్వరి సిలువలో ప్రాణం పెట్టిన క్రీస్తు రక్తంలో కడుగబడిన క్రైస్తవ సోదర సోదరీ మణులందరికీ, క్రీస్తు దేవుని కుమారుడని నమ్మకపోయినా దేవుని బహుమానంగా ఈ లోకంలో పుట్టిన వచ్చిన క్రైస్తవేతరులైన సోదర, సోదరీ మణులందరికీ ప్రభువైన క్రీస్తు నామంలో నా వందనాలు, శుభములు పలికి వ్రాయునది.

నాటి ఆదిమానవుల మొదలుకొని నేటి ఆధునిక మానవులందరూ తమ అనుభవం, అనుభూతిలోనికి వచ్చిన ప్రతి దానిని వింతైనదిగానో, నూతనమైనదిగానో చెప్పడం జరుగుతుంది. ప్రకృతిని పరిశీలిస్తూ, పరిశోధిస్తూ తన కళ్ళకు కనిపించిన

వాటినన్నింటిని కొత్తవిగానో లేక తానే కనుగొన్నదిగానో చెప్పి ఒక ప్రత్యేక ఆనందాన్ని పొందటం అలవాటు చేసుకొన్నాను. అయితే మేధావులను కొనేవారు తాను చూసింది మరియు క్రొత్తగా కనుగొన్నాను అనుకున్నది అప్పటికే ఈ లోకంలో సృష్టి పుట్టినప్పటి నుండే ఉంది అనే ఆలోచన చేయకపోవడమే ఆశ్చర్యకరమైన ప్రధానాంశం. మనిషి తన జీవిత కాలాన్ని లెక్కగట్టుకోవడానికి మరియు క్రమ పద్ధతిలో దేవున్ని ఆరాధించడానికి దేవుని చేతనే సృష్టింపబడిన ఈ శక్తివంతమైన, ప్రత్యేకమైన కాలాన్ని (అపో.కా. 17:26) తన ఇష్టానుసారంగా విడగొట్టి క్షణికానందం కోసం విపరీతంగా, వికృతంగా ప్రవర్తించి ప్రకృతిని పాడుచేస్తూ, ఆ దేవుని సంకల్పాన్ని ధిక్కరించడమే అన్యాయము, అక్రమము అని ఆ దేవుని కుమారులు చెప్పక తప్పదు.

నేటి అనారోగ్య, ఆర్థిక మాంధ్యమున్న దినాల్లో ఈ నూతన సంవత్సర వేడుకలు రోజు, రోజుకు అధికమై ఎన్నో వింత పోకడలకు, విపరీతాలకు దారి తీస్తుంది. ఒకప్పుడు క్రైస్తవులు మాత్రమే ఎంతో భక్తిశ్రద్ధలతో, ప్రత్యేకంగా జరుపుకొనే ఈ పండుగ, నేడు క్రైస్తవేతరులు కూడా ఎంతో ఘనంగా జరుపుతున్నారు. కొందరు దీనిని బిజినెస్‌గా మార్చి క్యాష్ చేసుకొంటున్నారు. ఆశ్చర్యమేమంటే చైనా, రష్యా, జపాన్ లాంటి దేశాలు కూడా ఈ వేడుకలు నేడు ఘనంగా జరుపుతున్నాయి. క్రైస్తవులు చర్చిల్లో ఈ కొత్త సంవత్సరం కోసం ప్రార్థనతో, కృతజ్ఞతతో ఎదురుచూస్తే, క్రైస్తవులు కాని వారంతా ఇంట్లో, గుడులు, గోపురాల్లో, క్లబ్బుల్లో, హోటల్స్‌లో, పార్కుల్లో మరియు ప్రత్యేకమైన స్థలాల్లోనో పాటలు, డ్యాన్స్‌లు, జోక్‌లు, కేక్‌లతో ఆనందడోలికల్లో తేలియాడుతూ, తన్మయత్వంతో తనువులు మరచిపోతూ, ఆ తరువాత మద్యం మత్తులో తమ ప్రాణాలను పోగొట్టుకొంటున్నారు. అయితే మరో విచిత్రమేమంటే ఈ క్రొత్తదానిని గూర్చి తెలియక, తెలిసినా పట్టించుకోక దుప్పటి కప్పుకొని పడుకొన్న వారికి కూడా ఈ కొత్త సంవత్సరం అనేది ఖచ్చితంగా వచ్చి తీరుతుందనే విషయాన్ని అనేకులు విస్మరిస్తున్నారు. ఎందుకంటే ఎవరు స్వాగతించినా, స్వాగతించకపోయినా కాలము ఎవరికోసం ఆగదుగదా ఎందుకంటే సమయమనేది దేవుని స్వాధీనంలో ఉంది. ఏ మనిషికి దానిని ఆపేశక్తిగాని, పొడిగించే శక్తిగాని, లేదు గాని దానిని సద్వినియోగపరుచుకొని, అవసరమైతే దానితో పరుగెత్తాలి. (అపో.కా. 1:8).

ఇంతకీ సర్వసృష్టికి కారణభూతుడై మనందరికి కన్న తండ్రియైన ఆ పరమాత్ముడు ఆయనలో ఒక భాగమైన జీవాత్మయైన మన కోసం ఎప్పుడో తన భక్తుల ద్వారా వ్రాయించిన మనుషులందరి జీవగ్రంథము, బ్రతుకు పుస్తకమై బైబిల్ గ్రంథములో ఈ కాలాన్ని గూర్చి ఏమి వ్రాయించాడో జాగ్రత్తగా ఆలోచించి చూద్దాం.

దేవుడు ఒకనాడు కొంతకాలం మాత్రమే (క్రీస్తు పూర్వం 1500 సం॥ క్రితం) తన ప్రజలుగా ప్రత్యేకంగా ఎంచుకొన్న జనులైన ఇశ్రాయేలీయులు తనను ఆరాధించడానికి వారికిచ్చిన ధర్మశాస్త్రములో కొన్ని నియామక కాలాలను, పండుగలను నియమించాడు. మొదటిసారిగా వారు ఐగుప్తు బానిసత్వములో నుండి విముక్తి పొందిన రోజును జ్ఞాపకముంచు కోవడానికి వారిని అప్పటి నుండి మొదటి సం॥ మొదటి నెల, మొదటి దినంగా వారికి పాటించమన్నాడు. ఆనాటి పస్కాబలి పండుగ కూడా నేటి క్రీస్తు బలియాగానికి చిహ్నం. వారి మొదటి నెల నీసానుమాసం నేటి మన తెలుగు క్యాలెండరు ప్రకారం చైత్రమాసం. వారి మొదటి రోజు మన తెలుగువారికి ఉగాది పండుగరోజు. అనగా క్రీ॥పూ॥ మనమనుకొంటున్న ఈ నూతన సంవత్సరం నేటి ఇంగ్లీషు క్యాలెండరు ప్రకారం మార్చి – ఏప్రిల్ మాధ్యలో వచ్చేదన్నమాట. కాని వారు నెలలను, దినాలను, సం॥రాలను 1,2,3.... ఇలాగే పిలిచేవారు గాని క్రొత్తది అని పిలిచి, పండుగ చేసుకొన్న ఆధారాలు బైబిల్‌లో లేవు అని గమనించాలి వారి నెలలకు, దినములకు తర్వాత పేర్లు వచ్చాయి.

ఈ లోకంలో మహాజ్ఞానియైన సొలోమోను మహారాజు తాను లోకానికిచ్చిన జ్ఞానం, సామెతలలో వ్రాసిన వాటిని చదివి అందరూ జాగ్రత్తగా ఆలోచిస్తే నేడు ఈ నూతన సం॥ల వేడుకల్లో జరుగుతున్న ఎన్నో ఆపశృతులను ఆపి, మానవాళి ధన, మాన, ప్రాణాలను కాపాడుకోవచ్చు. అవునో కాదో ఒకసారి బైబిల్‌లోని ఈ మాటలను చదవండి, ఆలోచించండి, ఆ తర్వాతనే విశ్వసించండి. సత్యమనిపిస్తేనే తప్పక పాటించండి.

“ఎడతెరిపి లేకుండా సమస్తమును జరుగుచున్నది. మనుష్యులు దానిని వివరింపజాలరు. చూచుట చేత కన్ను తృప్తి పొందకున్నది. వినుట చేత చెవికి తృప్తి కలుగుటలేదు. మునుపు ఉండినదే ఇక ఉండబోవునది, మునుపు జరిగినదే ఒక జరుగబోవునది సూర్యునికింద నూతనమైనదియు లేదు. **ఇది నూతనమైనదని యొకదాని గూర్చి ఒకడు చెప్పును.** అదియును మనకు ముందుండిన తరములో ఉండినదే.. (ప్రసంగి 1:8-19).

మండుచున్న సూర్యగోళం క్రిందనున్న ఈ పంచభూతాలలో అనగా మానవ నివాసయోగ్యమైన భూగోళంలో ఉన్నదాంట్లో నూతనమైనదేదియు లేదని, అంతా ఎప్పుడో నేను సృష్టించిన అతి పురాతనమైదని దేవుడు అప్పుడే చెప్పేశాడు. అయితే ఎవడో ఒకడు తనకు పుట్టిన బుద్ధితో ఏదో ఒకదానిని గూర్చి ఇది కొత్తది అని చెప్తాడు దానినే మనుషులందరూ దేవుని ఉపదేశంగా భావించి ఘనంగా చేస్తారు అని గూడా చెప్పించాడు (మార్కు 7:6-9). ఒకనాడు యూదుల పైన ఉన్న కోపంతో ఆనాటి రోమా చక్రవర్తియైన జూలియస్ సీజర్ (క్రీ.పూ. 45 సం॥లో 45 బి.సి. ఇతని పేరు మీదనే జూలై నెల పిలువబడుతుంది) బైబిల్‌లో దేవుడు వారికిచ్చిన ప్రారంభ దినాన్ని నెలను (మార్చి... ఏప్రిల్ మధ్యలో వచ్చేవారి మెదటి నెల, మొదటి దినాన్ని) జనవరి మొదటి దినానికి మార్చివేశాడు అని చరిత్రలో వ్రాయబడింది. దానినే అందరూ నూతన సం॥ వేడుకగా పాటించాలని ఆ తర్వాత వచ్చిన వారు గూడా శాసించారు. గనుకనే అనంతమైన కాలానికి నూతనత్వం ఏర్పడింది ఇది అర్థంకాని క్రైస్తవులు కూడా పనికట్టుకొని క్రొత్త సం॥కోసం ఎదురుచూసి, పాత సంవత్సరానికి వీడ్కోలు చెబతున్నారు. వీటిని పాటించవద్దని దేవుడు చెప్పినా (గలతీ 4:1-8, కొలస్సీ 2:16) వాటినే గూడ్డిగా ఆచరిస్తూ తద్వారా అనేకులు ఆచరించేవారుగా చేయడానికి మన క్రైస్తవులే మార్గదర్శకులైనారు. దేవుడు అప్పుడే (ఇప్పటికి కాదు) కనిపెట్టమన్నది. ఎదురుచూడన్నది, క్రొత్తభూమి, క్రొత్త ఆకాశం, క్రొత్త లోకం (పరలోకం) కోసం, మన దేహం నుండి పాపం నుండి విమోచన కోసం మరియు ఈ యుగాంతం కోసం, క్రీస్తు రెండవ రాకడ కోసం సంతోషంగా భక్తి శ్రద్ధలతో కనిపెడతూ ఉండండి అనేది (2పేతురు 3:8-13) మర్చిపోయి అందరూ సాతాను మాయలో పడ్డారు.

మరియు వాచ్‌నైట్, వాగ్దానాల పేరుతో చాలామంది క్రైస్తవులే క్రీస్తు విరోధులుగా మారిపోతున్నారు. ఎందుకంటే బైబిల్‌లో ఉన్న వాగ్దానాలన్నీ (నిర్గమ కాండం నుండి మలాకీ గ్రంథం వరకు) ఆనాటి దేవుని పిల్లలైన ఇశ్రాయేలీయులవే కాని నేటి క్రైస్తవులవి కావు (రోమా 9:4). క్రీస్తు ద్వారా తన వద్దకు రావాలని ఆశించిన ప్రతి వారికి దేవుడు తన కుమారుని ద్వారా వాగ్దానాలను కాక క్రొత్త ఆజ్ఞలనిచ్చాడు (మత్తయి 28టట:18-20, లూకా 6౦46 - 49, మత్తయి 7:7-27) ఆనాడు ఇశ్రాయేలీయులకిచ్చిన వాగ్దానలలో, ఆజ్ఞలలో కేవలం, ఒకదానిని మాత్రమే నేడు మనం తీసుకొని ఒక సంవత్సరం మొదటిరోజు మాత్రమే ఆనందించక క్రీస్తు బోధలోని

ప్రతి వాక్యంతో ప్రతిరోజూ ఆనందించి, ఆయన పనికోసం, ఆయన రెండవ రాకకోసం, మనుష్యులందరి విముక్తికోసం దివారాత్రులు పనిచేస్తూ జాగ్రత్తగా కనిపెట్టాలి. మనకు తెలిసినా, తెలియని వారినైనా క్రీస్తునొద్దకు నడిపించి, దేవుని యొద్దకు చేరే భాగ్యం కల్పించాలి. ఇది కాలాతీతమైన అనగా జగత్తు పునాది వేయబడక మునుపే దేవుని సంకల్పం.

అపోస్తలుల ద్వారా చేసిన సిలువ వేయబడిన క్రీస్తు బోధలో అనగా నూతన నిబంధనలో, దేవునిలో ఉండాల్సిన వారికి కాలాన్ని, సమయాన్ని అందరికీ తండ్రియైన దేవుడు తన స్వాధీనంలో ఉంచుకొన్నాడని, వాటిని తెలుసుకొనుట మనుషులకసాధ్యమని (అపో.కా. 1:8) యేసుప్రభువు చెప్పినా ఆనందం అనే ముసుగులో తినుటకు, త్రాగుటకు, కూర్చుండి ఆ తర్వాత లేచి అడుటకు, పాడుటకు, కాలానికి (సంవత్సరానికి) నూతనత్వమిచ్చి తన బ్రతుకును ఆరోగ్యపరంగా, ఆర్థికపరంగా, దైవికంగా కూడా నాశనం చేసుకుంటున్నాడు. మనిషి తాను సృష్టించిన దాంట్లో పాతది, కొత్తది, వింతైనదేమైనా ఉంటే ఉండవచ్చునేమో గాని దేవుని సృష్టిలో, మానవుని దృష్టిలో ఆది - అంతం లేని అతి విలువైనది, మనిషికి తగిలే ప్రతి గాయాన్ని మాన్పివేసే దివ్యఔషదమైన కాలానికి కొత్తదనం, పాతదనం అనేవి ఏనాడు లేవు. రేపటిని గూర్చి ఎదురుచూసి, అది జరక్కపోతే చింతించకు అన్నాడు (మత్తయి 7:34). ఎందుకంటే రేపటికి నీవు బ్రతికి ఉంటావో లేదో రేపేమి జరుగునో నీకు తెలియదు (యాకోబు 4:14) అన్నాడు దేవుడు. అయినా ఈ మనిషి నేను రేపు మారుతాను, నూతన సంవత్సరం నుండి పాడు పనులన్నీ దురలవాట్లన్నీ మానివేస్తాను. ఆరోజే బాప్తీస్మం తీసుకొంటాను అని పనికిమాలిన ప్రణాళికలు వేసుకుంటూ తన్నుతానే మోసం చేసుకొంటున్నాడు. సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి గాని దానిని టైమ్‌పాస్ చేస్తూ విలువైన తమ జీవిత కాలాన్ని నాశనం చేసుకోకూడదు. ఎందుకంటే టైమ్ ఈజ్ మనీ అందరం అంటున్నాము కదా!

ఇలాంటి వ్యర్థమైన ఆచారాలతో మనుషులంతా తనను వ్యర్థముగా ఆరాధిస్తారని ముందే ఎరిగిన దేవుడు తన సృష్టిలో ఏది నూతనమైనది నేను చేస్తానో, ఏది నూతనమైనదిగా మనిషి చేసి చూపించి తనను ఆనందపరచాలో మనందరి సత్యవేదమైన బైబిల్‌లో వ్రాయించాడు. దేవుడు ఆశించిన దానిని నిత్యనూతనమైనదిగా మనం మార్చుకొంటూ ఆయనను పూజించి, స్తుతించి, ఆరాధించడమే సర్వమానవాళిముందున్న

తక్షణ కర్తవ్యం సుమా. క్రీ॥పూ॥లోనే తాను ఎంచుకున్న ప్రజలకు తన ప్రవక్త ద్వారా మరియు ఈ యుగాంతమందున్న మనకు బుద్ధిగలగడానికి దేవుడు చెప్పిన ఈ మాటలు చదవండి. " నూతన హృదయాన్ని, నూతన మనస్సును, మీలోని రాతిలాంటి గుండెను మళ్ళీ మాంసపు గుండెగా మార్చి కొత్తదానిగా మారుస్తాను అని వాగ్దానం చేశాడు. ( యెహెజ్కేలు 36:26) ఈ వాగ్దానాన్ని త్వరగా నెరవేర్చుమని అలాగే సంవత్సరాలను కాకుండా తన కార్యములను నూతనమైనవిగా చేయమని ప్రవక్తయైన హబక్కూకు దేవునికి ప్రార్థన చేశాడు (హబక్కూకు 3:1,2) తన సృష్టిలోనూ, దానిని నడిపిస్తున్న కాలములోను కొత్తదనం ఏమాత్రం లేదని తెలిసినా తన కుమారుడుకొత్తదనాన్ని కోరుకుంటాడని ముందే ఎరిగిన దేవుడు ఆ క్రొత్తదనాన్ని ఎలా రుచిచూచి ఆస్వాదించాలో సర్వమానవాళికి చేసిన క్రీస్తు బోధలో వివరంగా వివరించాడు. ఇది నూతన నిబంధనలో ఆయన ప్రియ కుమారుడు, లోకరక్షకుడైన క్రీస్తు ద్వారా నెరవేరింది. క్రొత్త సంవత్సరం పేరుతో ప్రతి సం॥ము పాత పద్దతులను అవలంభించేవారు దీనిని ఎట్టి పరిస్థితిలో గ్రహింపలేరు.

మనుషులందరు తమ తమ పాత మనస్తత్వాన్ని అలవాట్లను మార్చుకొని బాప్తీస్మము ద్వారా నూతన జన్మ ఎత్తిన వారికి సంఘంతోపాటు సమస్తాన్ని ఎప్పుడో నూతనంగా మార్చాడు (2కొరింథీ 5:17, గలతీ 6:15, ప్రకటన 2:5) కాబట్టి దేవుని పిల్లలైన ప్రతివారు దేవుని ఇష్టాన్ని బట్టి, ఆయన అనాది సంకల్పమును నెరవేర్చుటకై సం॥లను నెలలను, దినాలను ఎంతమాత్రము క్రొత్తవిగా ఎంచి ఆనందించక తమ హృదయాలను, దాని ఆలోచనలకు కారణమైన మనస్సును మాత్రము తప్పకుండా నూతనపర్చుకొని తమ బ్రతుకును ఎప్పటికప్పుడు క్రొత్తదిగా చేసుకొని ఆనందించాలని దేవుడు మనలను ఎప్పటినుండో హెచ్చరించాడు.

"కావున మునుపటి ప్రవర్తన విషయములోనైతే, మోసకరమైన దురాశలవలన చెడిపోవు మీ ప్రాచీన స్వభావమును వదులుకొని, మీచిత్త వృత్తియందు నూతనపరచబడినవారై, నీతియు యదార్థమైన భక్తిగలవారై, దేవుని పోలికగా సృష్టింపబడిన వారై, నీతియు యదార్థమైన భక్తిగలవారై, దేవుని పోలికగా సృష్టింపబడిన నవీన స్వభావమును ధరించుకొనవలెను." (ఎఫెసీ 4:22-24, రోమా 12:2, కొలస్సీ 3:10, తీతు 3:5).

నూతనసంవత్సర వేడుకలలో మనం పెట్టేఖర్చు మానివేసి దీనులు, దరిద్రులు, నిస్సహాయులై పూటకూటి కొరకు ఎదురుచూచే వారికి, వైద్యసహాయం కోసం

ప్రార్థిస్తున్నవారికి, సహాయం చేస్తే దేవునికిష్టమైన ఆజ్ఞలను మనం నెరవేర్చినట్టే (మత్తయి 25:31–45) సర్వ ఆశీర్వాదములు వీటితోనే ముడిపడియున్నాయి. దేవుడు మనలను ప్రతి దినం ప్రతిక్షణం నూతనత్వం సంతరించుకొని ఆయనను ఆత్మతో, సత్యముతో మాత్రమే ఆరాధించాలని కోరుకున్నాడు కాని ఎన్నటికి మారని బండలాంటి మొండి హృదయాలతో, పలు నిందలు వేసి, అనుమానాలతో, అబద్ధాలతో కాపురం చేస్తున్న పెదవులతో మొక్కుబడి స్తుతులను ఆలపించి, పాస్టర్ గారిని, తోటివారిని సంతోషపెట్టే ఈ లోకాచారపు పనులను మాత్రమే చేయుచు, నూతన సంవత్సర వేడుక దినమున తండ్రియైన దేవుని ఆత్మను ఎంత క్షోభకు గురిచేస్తున్నారో ఒక్కసారి యుధార్థముగా ఆలోచించండి. ఎన్నో ఆశలు పెట్టుకొని కనిపెంచిన కన్న తల్లిదండ్రులను, కట్టుకొన్నివారిని గాలికొదిలేసి, వారి ఆశలపై నీళ్ళుచల్లి తాను మాత్రం నూతన సంవత్సర వేడుకల్లో తిని, త్రాగి దైవ విరోధ కార్యక్రమాలు చేసే వారి పరిస్థితి చాలా దారుణమైన ముగింపుతో ఉంటుంది. ఎందరో తాగి తందనాలాడి ఘోరంగా యాక్సిడెంట్‌లలో చనిపోయి ఎందరికో కడుపు కోతకు గురిచేస్తున్నారు. ఎన్ని కొత్త సంవత్సరాల కోసం ఎంతో భక్తితో ఎదురుచూసినా లాభంలేదు కానీ ప్రతిదినం దేవునిలో ఆనందిస్తూ, పండుగ చేసుకొంటూ (సామెతలు 15:15; ఫిలిప్పీ 4:4)పనికిమాలిన వాటితో పరవశం చెందక పరలోకం కోసం మానవత్వంలో నుండి దేవత్వంలోనికి మార్పు చెంది మానవ కళ్యాణం కోసం కంకణం కట్టుకొని దివారాత్రులు మన పరలోకప్రాప్తి కోసం శ్రమించడంలోనే నూతనత్వం ఉందిగాని మరి దేంట్లో కొత్తదనం లేదని ఆలోచించి ప్రవర్తించిన వారే ధన్యులు.

మనిషి తయారు చేసిన గడియారంలోని ముల్లు ఒక్క సెకను మారగానే వచ్చే క్షణికానందంకోసం క్షణమొక యుగములా గడపకుండా, ఆ తరువాత క్షణం ఆనందించి మళ్లి మరో సంవత్సం కోసం ఏడుపు మెహంతో ఎదురు చూడకుండా ఎంతో మంది చూడలేని మరో దినాన్ని చూసే భాగ్యాన్నిచ్చిన దేవునికి ఎల్లవేళలా కృతజ్ఞతా స్తుతులు చెల్లించాలి (ఫిలిప్పీ 4:4–7), క్యాలెండరులో తేది, నెల, సంవత్సరాలు మారుతున్నాయేగాని, కాలం మారదు. ఈ కాలం ఎవ్వరికోసం ఆగదు, ఈ కాలం ఎన్నో సమస్యలకు సమాదానం చెబుదుతంది, ఎందరిగాయాలనో మాన్పుతుంది, ఎందరికో నాయ్యాన్ని అందిస్తుంది, దీనికి పక్షపాతం లేదు. అయితే ప్రతివారు కాలానుగుణంగా మార్పుపొందాలి. రాత్రి పడుకొని తెల్లవారి లేస్తే బ్రతుకుతాం లేదంటే శాశ్వత నిద్రేసుమా. ప్రతి సంవత్సరం క్యాలెండర్లు మారుస్తున్నారు, దుస్తులు

మారుస్తున్నారు, ఇళ్ళకు, చర్చిలకు నూతన శోభ కలుగజేస్తున్నారే గాని, తమ మనస్సుకు ఆలోచనలకు, ప్రవర్తనకు, నూతనత్వం తేవడం లేదు. గడ్డిపువ్వులా వికసించి క్షణికానందాన్ని పంచి మాడిపోయి రాలిపోయే వేడుక ఇది అని ఆలోచించి ఈలోక మర్యాదను అనుసరింపక, ఒక్కరోజే హ్యాపీ న్యూఇయర్ అని పిచ్చి గంతులెయ్యక సంవత్సరములోని ప్రతిక్షణమును నూతనమైనదిగా చేసుకొని, వాక్యానుసారమైన అనగా దేవుని కుమారుడైన క్రీస్తు రెండవ రాకడ కొరకు కనిపెట్టి బ్రతుకుతూ ప్రతిరోజు దేవత్వంవైపు అడుగులేస్తూ, సంతోషిస్తూ సంబరాలు చేయమని దేవుడు కోరుచున్నాడు. దేవుడు మనలందరిని తన ఆత్మ చేత ముద్రించి తన వాక్యపు వెలుగులో మనము నడుచుచుండగా జీవకిరీటమిచ్చి, దీవించి ఆశీర్వదించును గాక....

దేవుని జ్ఞానముతోను ఆత్మ సహాయంతోను వ్రాసిన కరపత్రాలు, పుస్తకాలు, ఆడియో, వీడియోలు కావాలనుకొనేవారు ఈ క్రింద ఇవ్వబడిన చిరునామాలలో ఎల్లవేళలా సంప్రదించండి.

సిలువ వేయబడిన క్రీస్తు బోధలో
మీ ఆత్మీయ సోదరుడు
**డా॥ బొంకూరి జాన్**
వ్యవస్థాపక డైరెక్టర్ & వాక్యోపదేశకులు


bonkuri john - Google Se
Secure | https://w Follow us : YouTube f Bonkuri John

మేము దేవుని కుమారుడు, దేవుని శక్తి, జ్ఞానమైన సిలువ వేయబడిన క్రీస్తును ప్రకటించుచున్నాము. 1 కొరింథి 1:22-24

**INSTITUTE OF BIBLE TECHNOLOGY - HYD**
**" TEMPLES OF GOD" CHURCH**
**(CHRIST THE SON OF GOD MINISTRIES)**
**దేవుని మహాజ్ఞాన సాంకేతిక విద్యాలయం - దేవాలయాల సంఘం**

HAL రాఘవేంద్రకాలని, Indian Oil పెట్రోల్‌బంక్ వెనుక, సుచిత్ర X రోడ్ పోస్టు,
కుత్బుల్లాపూర్, హైదరాబాద్ - 500 067. ఫోన్ : 040 - 20000700, సెల్ : +91 9440142887.
www.bibletechnology.net.,
E-mail : johnbonkuri59@gmail.com; bibletechnology@gmail.com

ఉచిత కరపత్రాలు, బైబిల్ ట్రైనింగ్, పుస్తకములు, ఆడియో & వీడియో సి.డి.ల కొరకు సంప్రదించండి.

బ్రదర్ జె. రవి (అడ్మినిస్ట్రేట్ మరియు కరస్పాండెంట్) నెం. 7-1-38/1/33, బాబు జగ్గజ్జీవనరామ్ నగర్, అమీర్‌పేట,
హైదరాబాద్ - 500016, ఫోన్ : 9440 792 192, 9676 744 233, 9700 600 270,
9948 338 410, 9701 658 187, 9912894005, 8106299985, 9912051394



IBT/2017

For Distribution in Churches only

krupasannidhi Graphics HYD.Cell:9396965131


"కులం-కుళ్ళు" "మత్తం-మత్తు" "ధనం-దగా""మనిషి-మాయ""దేవుడే-దిక్కు" సత్యమేవ జయతే!